క్లుప్తంగా

నేడు మంత్రి సురేష్ రాక

యర్రగొండపాలెం: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ బుధవారం యర్రగొండపాలెంలో పర్యటించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.చిన్నఓబులరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మాచర్ల రోడ్డులోని గిరిజన గురుకుల పాఠశాల ఆవరణలో ప్రకాశం, నెల్లూరు, కర్నూలు జిల్లాల జోనల్ ఆటల పోటీలను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలి

పుల్లలచెరువు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో శామ్యూల్‌జాన్ అన్నారు. సెల్ఫీ విత్ టాపర్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని శతకోడులో ఇటీవల జరిగిన ఎస్ఏ-1 పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులతో సెల్ఫీ దిగి ఫొటోలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి మాట్లాడారు. ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి వారు మంచి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

అనాథ వృద్ధుడికి దహన సంస్కారం

దర్శి: వెంకటాచలం పల్లిలోని కాశీ నాయన ఆశ్రమంలో అనాథ వృధునికి మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు దహన సంస్కారాలు చేశారు. ఆశ్రమంలో వృద్ధుడు మరణించిన విషయం నిర్వాహకులు తెలియజేయగానే స్వచ్ఛంద సంస్థలకు చెందిన ధనిరెడ్డి వెంకటరెడ్డి, కపురం శ్రీనివాసరెడ్డి, కామిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొని అంత్యక్రియలు నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు దారం వెంకటేశ్వరరెడ్డి, పాలం లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

ఓటర్ల చేర్పుల్లో అనుమానాలు ఉంటే చెప్పాలి

దర్శి: నూతన ఓటర్ల చేర్పుల్లో అనుమానాలు ఉంటే తెలియజేయాలని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి లోకేశ్వరరావు కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అధికారులు, పొలిటికల్ పార్టీ నాయకులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. లోకేశ్వరరావు మాట్లాడుతూ పొలిటికల్ పార్టీలు ఓట్ల చేర్పుల్లో అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. బూత్‌ల ఏర్పాటులో ఇబ్బందులు, అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ నూతన ఓట్లు చేర్పించుకోవాలని కోరారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి


అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న పీడీ రవికుమార్

తాళ్లూరు (ముండ్లమూరు): అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని డీఆర్‌డీఏ-వైఎస్సార్‌కేపీ ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ల రవికుమార్ ఆదేశించారు. మండలంలోని శివరామపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెలో ఉన్నందున కేంద్రాల నిర్వహణ బాధ్యత గ్రామ సంఘ సహాయకులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. కేంద్రాల్లో సమయ పాలన పాటించి ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం అమలు చేయాల్సిన బాధ్యత వీఓఏలపై ఉందన్నారు. గర్భిణులు, బాలింతలకు మంజూరైన పౌష్టికాహారం అందజేయాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం బాధ్యతలు నిర్వహించాలన్నారు. చిన్నారుల కోసం వండిన ఆహారం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ మహిళా పోలీస్ పార్వతి, వీఓఏలు అనూరాధ, జ్యోతి పాల్గొన్నారు.

టెన్త్‌లో మంచి మార్కులు సాధించాలి

యర్రగొండపాలెం: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, చదువుతున్న పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని జెడ్పీటీసీ చేదూరి విజయ భాస్కర్ అన్నారు. మంగళవారం స్థానిక ఎస్సీ హాస్టల్లో జిల్లా పరిషత్ నిధులతో కొనుగోలు చేసిన స్టడీమెటీరియల్‌ను ఆయన విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్త్‌లో మండల స్థాయి టాప్ మార్కులు సాధించిన విద్యార్థికి రూ.5 వేల నగదు బహుమతిగా అందజేస్తానని ప్రోత్సహించారు. ఎంఈవో పి.ఆంజనేయులు, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, హాస్టల్ వార్డెన్ యాసిన్‌బేగం, సీఆర్‌పీ కోటి పాల్గొన్నారు.

బైకు నుంచి పడి వ్యక్తికి గాయాలు

కొమరోలు: ద్విచక్ర వాహనంపై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని దద్దవాడ గ్రామ సమీపంలో మంగళవారం జరిగింది. గిద్దలూరు మండలం వెల్లుపల్లి గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి పనిపై తాటిచెర్లమోటుకు వెళ్తుండగా అదుపుతప్పి ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108లో గిద్దలూరు వైద్యశాలకు తరలించారు.

ఆరోగ్యశ్రీతో మరిన్ని వైద్య సేవలు


సమావేశంలో మాట్లాడుతున్న సాయికుమార్


కంభం: ఆరోగ్యశ్రీకార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తులశమ్మ


స్మార్ట్‌కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు

గిద్దలూరు రూరల్: ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు మరిన్న వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని మార్కాపురం డివిజన్ అభివృద్ధి అధికారి సాయికుమార్ అన్నారు. పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులకు ఆరోగ్యశ్రీకి రూ.25 లక్షల పెంపుపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు మరిన్ని వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు అదనంగా రూ.25 లక్షల వరకు వైద్య సేవలు చేయించుకునే అవకాశం కల్పించిందన్నారు. దీంతో పేద ప్రజలకు మరింత ఆరోగ్య భద్రత దక్కిందన్నారు. ఆరోగ్యశ్రీతో కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కమిషనర్ వై.రామకృష్ణయ్య, డాక్టర్లు షరీఫ్, భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులతో మెరుగైన వైద్యం

కంభం: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందనుందని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచి నూతన కార్డుల అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మంగళవారం కందులాపురం సచివాలయం పరిధిలో జరిగిన కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీపీ మాట్లాడుతూ పేదప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ(రజని), బేస్తవారిపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృథ్విరాజ్, వైస్ ఎంపీపీ రామ్మూర్తి, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, ఎంపీటీసీలు నాగరాజు, ఆనంద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

దర్శి: దేశంలోనే తొలిసారిగా స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్నారని నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు అన్నారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని 5వ సచివాలయంలో రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించే ఉచిత వైద్య స్మార్ట్‌కార్డులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల ద్వారా రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. జేసీఎస్ కన్వీనర్ ఎదురు కోటిరెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ.25 లక్షలు ఆరోగ్యశ్రీకి కేటాయించి పేదల గుండెల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచి పోతారన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి


కంభం: విద్యార్థుల ప్రదర్శనలు తిలకిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


పుల్లలచెరువు: సైన్స్ నమూనాలు తిలకిస్తున్న ఎంఈవో-2 ఇందిరాప్రసాద్


మార్కాపురంలో ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంపీపీ, ఎంఈఓలు

మార్కాపురం టౌన్: విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి సూచించారు. మంగళవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఈఓలు రాందాస్‌నాయక్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. టీచర్స్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో వైర్‌లెస్ ఎలక్ట్రిసిటీలో ఎస్‌కే సికిందర్‌బాషా(పెద్దయాచవరం), విద్యార్థుల వ్యక్తిగత ఎగ్జిబిట్‌లో పైథాగరస్‌లో ఎస్‌కే మహమ్మద్ ఆలీ(జెడ్పీ బాయ్స్ మార్కాపురం), హెల్మెట్‌లో ఎస్‌కె ఫైజల్, కె.లోకేష్(జెడ్పీ బాయ్స్ మార్కాపురం), గ్రూప్ ఎగ్జిబిట్‌లో వాటర్‌మేనేజ్‌మెంట్ షెడ్యూల్ ఫర్ ప్లాంట్స్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ భూపతిపల్లి, స్మార్ట్ గ్లాసెస్‌లో మార్కాపురం జెడ్పీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరు ఈనెల 23న మార్కాపురంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని ఎంఈఓలు తెలిపారు. న్యాయనిర్ణేతలుగా తర్లుపాడు హైస్కూల్ హెచ్ఎం ఎం సుధాకర్, చెన్నారెడ్డిపల్లి పీఎస్ టీచర్ రవిశేఖర్‌రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో జెడ్పీ బాయ్స్ హెచ్ఎం చంద్రశేఖర్‌రెడ్డి, గరల్స్ హైస్కూల్ హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు రవిచంద్ర, మండ్లా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పొదిలి: స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. మొత్తం పది పాఠశాలల నుంచి 35 ప్రాజెక్టులను ప్రదర్శించారు. వాటిలో ఐదు ఉత్తమమైన వాటిని జిల్లా స్థాయి ప్రదర్శనకు పంపిస్తున్నట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు. సేఫ్టీ సిగ్నల్(మల్లవరం), డ్రిప్ ఇరిగేషన్(కంభాలపాడు), గ్రీన్ హౌస్ మోడల్(పొదిలి), న్యూట్రలైజేషన్(పొదిలి), మినీ హెలికాప్టర్(పొదిలి) ప్రాజెక్టులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. న్యాయ నిర్ణేతగా పీఎం మోహనకృష్ణ వ్యవహరించారు.

కొమరోలు: విద్యార్థులకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహద పడతాయని మండల విద్యాశాఖాధికారి వెంకటరత్నం తెలిపారు. మండల కేంద్రం కొమరోలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వైజ్ఞానిక ప్రదర్శనను మండల విద్యాశాఖాధికారి కావడి వెంకటేశ్వర్లు, వెంకటరత్నం తిలకించి విద్యార్థులను మెచ్చుకున్నారు.

అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన

కంభం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకను వెలికి తీస్తాయని, తద్వారా నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయంటూ వారిని అభినందించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, ఎంఈఓ మాల్యాద్రి, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత

పుల్లలచెరువు: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభాపాటవాలు, సృజనాత్మకతను విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు వెలికితీస్తాయని ఎంఈవో-2 ఇందిరాప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో మండల స్థాయి విజ్ఞానశాస్త్ర ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ చిన్న వయసు నుంచే విజ్ఞాన ప్రదర్శలపై విద్యార్థులు ఆసక్తి కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు ఆకట్టుకునే విధంగా ఉన్నయని ప్రశంసించారు. ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈ పదర్శనలో పుల్లలచెరువు, కేజీబీవీ, పీవీపల్లి, మల్లాపాలెం, ఉమ్మడివరం గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని, విద్యార్థులు చేసిన ఐదు ప్రాజెక్టులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టును బాగాచేసిన వారికి బహుమతులు అందజేసినట్లు చెప్పారు. ప్రదర్శనలో విద్యార్థులు సైన్స్, జీవ, గణితం, భౌతిక శాస్త్ర నమూనాలను ప్రదర్శించారని తెలిపారు. వివిధ పాఠశాలల హెచ్ఎంలు ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీలకు అండగా సీఎం జగన్

- ఎమ్మెల్యే కేపీని సన్మానించిన బీసీ సంఘాల నేతలు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కొండయ్య తదితరులు

మార్కాపురం: రాష్ట్రంలో బీసీలకు అండగా నిలిచి, అభ్యున్నతికి కృషి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేపీ నాగార్జునరెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. తమ తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని ఎమ్మెల్యే కేపీ సూచించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు అచ్చయ్య, బి.కాశయ్య, మండ్లా రామాంజనేయులు, ఎం.పోలయ్య, బి.వెంకట సుబ్బయ్య, చిన్న లక్ష్మయ్య, నాద గురుబ్రహ్మం, మల్లికార్జున్, మండ్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పుట్టిన రోజున మెగా రక్తదాన శిబిరం


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈనెల 21న మార్కాపురంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల సారథి సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని పార్టీ నేతలకు సూచించారు. మార్కాపురం పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఉదయం 8.30 గంటలకు మెగా రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని, యువకులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, పార్టీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగనన్న అభిమానులు తరలిరావాలని సూచించారు. అనంతరం పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఏర్పాట్లను పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీర్జా షంషేర్ అలీబేగ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు, యార్డు చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, పార్టీ ప్రచార కార్యదర్శి మయూరిఖాశీం తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఓటర్లను తొలగించండి

- సబ్ కలెక్టర్‌కు వైఎస్సార్ సీపీ నేత వినతి


సబ్ కలెక్టర్ సేథు మాధవన్‌కు వివరాలు తెలుపుతున్న రవిచంద్ర

మార్కాపురం టౌన్: మార్కాపురం నియోజకవర్గ ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లను తొలగించాలని వైఎస్సార్ సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి, జేసీఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర సబ్‌కలెక్టర్ సేథుమాధవన్‌ను కోరారు. మంగళవారం సాయంత్రం సబ్‌కలెక్టర్ చాంబర్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ.. కొంతమందికి తెలంగాణాలోని హైదరాబాద్‌తోపాటు ఇక్కడ కూడా ఓటు ఉందని ఎన్నికల సిబ్బంది గుర్తించి తొలగించాలని కోరారు. సంచారజాతుల వారు గత కొన్నేళ్లుగా పట్టణంలో నివాసముంటూ ఓటరు కార్డు, ఓటు హక్కు కలిగి ఉన్నారని, అయితే ఇటీవల బీఎల్ఓలు వారి దగ్గరికి వెళ్లి ఓటును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయించుకోకుంటే తొలగిస్తామని చెప్పడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. గతంలోనే వీరికి ఓటరు కార్డు, రేషన్ కార్డు ఇచ్చారని, కొంత మందికి ఆధార్‌కార్డు లేదని దీని వల్ల ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై చర్చించి సంచారజాతుల వారికి ఓటు హక్కు కల్పించాలని కోరారు. సమావేశంలో కమిషనర్ గిరికుమార్, డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, టీడీపీ నాయకులు షేక్ మౌలాలి, టి.సత్యనారాయణ, బీజేపీ నేత చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రైతును పరామర్శించిన జంకె


కాలిపోయిన పొగాకును పరిశీలిస్తున్న జంకె

పెద్దారవీడు: మండలంలోని గొబ్బూరు గ్రామానికి చెందిన రైతు వెన్నా పోలిరెడ్డిని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మంగళవారం పరామర్శించారు. సోమవారం వెన్నా పోలిరెడ్డి పొగాకు బ్యారన్ దగ్ధమైన విషయం తెల్సిందే. జంకె వెంకటరెడ్డి పొగాకు బ్యారన్‌ను పరిశీలించిన అనంతరం రైతుతో మాట్లాడుతూ కాలిపోవడానికి కారణం, ఎంత వరకు నష్టం వాటిల్లిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జంకె వెంకటరెడ్డి ఫోన్‌లో పొదిలి పొగాకు బోర్డు అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు దండా గాలిరెడ్డి, ఎస్.సాంబిరెడ్డి ఉన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం


ప్రచార కరపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

యర్రగొండపాలెం: అన్ని వర్గాలకు చెందిన పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మొగుళ్లపల్లి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సచివాలయం పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం డిస్‌ప్లే బోర్డులను నాయకులు ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములునాయక్, సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ స్టూడెంట్ విభాగం ప్రధాన కార్యదర్శి కర్నాటి వెంకటరెడ్డి, నాయకులు వై.వెంకటేశ్వరరెడ్డి, బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

రాచర్ల: ఎద్దుల కాడితో పొలం దున్నేందుకు వెళ్తున్న రైతును వెనుక నుండి వచ్చిన వాహనం ఢీకొనడంతో రైతు పరమేష్‌కు తీవ్రగాయాలుకాగా ఓ ఎద్దు మృతి చెందింది. ఈ సంఘటన యడవల్లి రోడ్డు సమీపంలో మంగళవారం తెల్లవారు జామున జరిగింది. గుమ్మలపల్లె గ్రామానికి చెందిన పరమేష్ ఎద్దుల కాడితో ఒంగోలు-నంద్యాల హైవేపై వెళ్తుండగా యడవల్లి రోడ్డు సమీపంలో గిద్దలూరు వైపునకు వెళ్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. గాయపడిన రైతు పరమేష్‌ను మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు.

విజయమే లక్ష్యంగా సమాయత్తం కావాలి

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కేపీ దిశానిర్దేశం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

తర్లుపాడు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. తర్లుపాడు మండలం పార్టీ ప్రతినిధులతో మంగళవారం మార్కాపురంలోని క్యాంపు కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. గత నాలుగున్నరేళ్లుగా సుపరిపాలన, నియోజకవర్గంలో సంక్షేమాభివృద్ధి గురించి పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే వివరించారు. ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్ దూసుకెళ్లాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించాలని సూచించారు. రానున్న రోజుల్లో పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సూచనలిచ్చారు.

ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు

ఎమ్మెల్యే కేపీని వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల్లో పదవులు పొందిన జనవాల జాన్‌రత్నం, గాయం వెంకటేశ్వరరెడ్డి, గుమ్మా రాజేంద్రప్రసాద్, జె.రామాంజనేయరెడ్డి, అక్బర్ అలీ ఘనంగా సన్మానించారు. పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈనెల 21న సీఎం వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా మార్కాపురం పట్టణంలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, పార్టీ అధ్యక్షులు మురారి, సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ అదాలత్

యర్రగొండపాలెం: ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(సీజీఆర్ఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన స్థానిక బీఆర్ అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రాం ఆడిటోరియంలో విద్యుత్ అదాలత్ ఏర్పాటు చేస్తున్నామని మార్కాపురం విద్యుత్ శాఖ ఈఈ పీవీ నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు జరిగే ఈ అదాలత్‌లో సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మానుయేల్, ఎస్ఈ సత్యనారాయణ పాల్గొంటారని తెలిపారు.


లక్కీ డిప్ విజేతలకు బహుమతులు

గిద్దలూరు రూరల్: గిద్దలూరు, కంభం వయా తురిమెళ్ల మార్గంలో ఈ నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రయాణించిన ప్రయాణికుల లక్కీ డిప్‌లో ముగ్గురు విజేతలకు మంగళవారం స్థానిక డిపో కార్యాలయంలో డీఎం చంద్రశేఖర్ సమక్షంలో బహుమతులు అందజేశారు. గిద్దలూరు, కంభం మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు వారి టిక్కెట్లను బస్సులోని గిఫ్ట్ బాక్స్‌లో వేశారు. వాటిని డ్రా తీసి విజేతలైన అజయ్, రిజ్వాన, రమ్యలకు బహుమతులు అందజేశారు. ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు ప్రయాణికులకు కూడా డ్రా తీసి బహుమతులు అందజేస్తామన్నారు. శంకర్, నాయక్ పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయానికి రూ.లక్ష విరాళం

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని గుంటి గంగా భవాని అమ్మవారి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన మల్లికార్జున స్వామి ఆలయంలో ధూప నైవేద్యం కోసం లక్ష రూపాయల విరాళం ఆలయ ధర్మకర్త సన్నెబోయిన వీరాంజనేయులుకి మంగళవారం మండలంలోని రామభద్రాపురం గ్రామానికి చెందిన బాపిరెడ్డి బాల చెన్నారెడ్డి కుమారుడు చిన్న నాగిరెడ్డి వారి ధర్మపత్ని, గ్రామ సర్పంచ్ వెంకట లక్ష్మమ్మలు అందజేశారు. నూతన ఆలయంలో నిత్యం ధూపనైవేద్యం ఏర్పాటుకు బాపిరెడ్డి బాల చెన్నారెడ్డి రూ.లక్ష అందజేసినట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, పక్కన హనుమారెడ్డి, ఇందిర

మార్కాపురం: ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి వీహెచ్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యుడు వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జెడ్పీటీసీ, కరస్పాండెంట్ వెన్నా ఇందిర అధ్యక్షతన నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువులో రాణిస్తే సాఫ్ట్‌వేర్ రంగంలో మంచి ఉద్యోగావకాశాలున్నాయని చెప్పారు. అనంతరం ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కిట్స్ కళాశాల కరస్పాండెంట్ అన్నా కృష్ణచైతన్య, రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వెన్నా నాగార్జునరెడ్డి, సర్పంచ్ గౌతమి గోపాల్‌రెడ్డి, విశ్రాంత డీవైఈఓ సీహెచ్‌పీ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ ఉషా ఈశ్వరన్, ఏఓ రవీంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


మహిళలకు చీరలు అందజేస్తున్న సంఘ సేవకులు

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు సియోను ప్రార్థనా మందిరంలో రూరల్ ఇవాంజెలిస్ట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నిశనం ఇమ్మానియేల్, గొంగటి ఏలియా పర్యవేక్షణలో నిర్వహించిన వేడుకల్లో వక్తలు మాట్లాడుతూ.. క్రిస్మస్‌ను అందరూ సంతోషంగా నిర్వహించుకోవాలని కోరారు. కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పాస్టర్లు, పేద మహిళలకు దుస్తులు అందజేశారు. సియోను ప్రార్థనా మందిరం నిర్వాహకుడు పాస్టర్ మారంరెడ్డి కాశిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా, పాస్టర్లు జాన్, వి.పురుషోత్తం, గుర్రం శేఖర్, సంఘ సేవకులు కరీముల్లాబేగ్, స్వామి పద్మావతి, పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో మెరుగ్గా పశు వైద్య సేవలు

- పశుసంవర్ధక శాఖ జేడీ బేబీరాణి


లేగ దూడలకు నట్టల మందు తాగిస్తున్న అధికారులు

కొనకనమిట్ల: రైతు భరోసా కేంద్రాల్లో పశు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించేలా చర్యలు చేపట్టామని పశుసంవర్ధక శాఖ జేడీ బేబీరాణి పేర్కొన్నారు. మంగళవారం వద్దిమడుగు గ్రామంలో లేగ దూడల ప్రదర్శన, పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. పశువుల్లో సీజనల్ వ్యాధులపై పశుపోషకులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. జగనన్న పాలవెల్లువతో పాడి రైతులకు అన్ని విధాల మేలు కలుగుతోందని జేడీ పేర్కొన్నారు. టీఎంఆర్ సమీకృత దాణా అవసరమైన రైతులకు సరఫరా చేస్తామన్నారు. మేలు జాతి లేగ దూడలకు పోటీలు నిర్వహించి విజేతలకు పాల క్యాన్లు అందజేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ చైర్మన్ రాధ, ఈఓ కాలేషా, డీడీ వెంకటసుబ్బయ్య, ఏడీ వేణు, కొనకనమిట్ల పశువైద్యాధికారి అమూల్య, ఎదురాళ్లపాడు గొలమారి భవాని తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

పొదిలి రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని ఏపీఓ వెంకటరావు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం మేట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు పనులు కల్పించి వలసలు నివారించాలని చెప్పారు. ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న సాఫ్ట్‌వేర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈసీ శివకుమార్, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.